RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 287 | అక్టోబర్ 19, 2025 | వెల : రూ.3-00



సేవావాది డాక్టర్ తిరుపతి

3లో..

- అత్యధిక ముప్పులో ఉష్ణమండల అరణ్యాలు
- భూమి జీవనాధారం, అరణ్యాలకూ డేంజర్
- హై-రిస్క్ ఫారెస్ట్స్, హై-వాల్యూ రిటర్న్స్: కో-బెనిఫిట్స్ అసెస్మెంట్ ఫర్ డెసిషన్-మేకర్స్ పేరిట యూఎన్ఈపీ నివేదిక రిలీజ్



# అడవులకు పొంచిన ప్రమాదం

**వేద న్యూస్, డెస్క్:**

ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఇపి.) తాజా నివేదిక ప్రకారం ప్రపంచ పర్యావరణ వ్యవస్థలు, మానవ ఆర్థిక వ్యవస్థలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. సుమారు 391 మిలియన్ హెక్టార్ల ఉష్ణమండల అరణ్యాలు నాశనానికి అత్యధిక ముప్పులో ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఇది ప్రపంచంలోని మొత్తం 1.6 బిలియన్ హెక్టార్ల అరణ్య భూభాగంలో దాదాపు పావు వంతుకు సమానం. యూ.ఎన్.ఇ.పి. విడుదల చేసిన "హై-రిస్క్ ఫారెస్ట్స్, హై-వాల్యూ రిటర్న్స్: కో-బెనిఫిట్స్ అసెస్మెంట్ ఫర్ డెసిషన్-మేకర్స్" అనే శీర్షిక గల నివేదికలో, ఈ అరణ్యాలు ప్రపంచ వాతావరణ సమతుల్యత, నీటి భద్రత, 5 కిలోమీటర్ల పరిధిలో నివసించే సుమారు 53 మిలియన్ మంది ప్రజల జీవనాధారా వ్యవస్థలకు మూలంగా ఉన్నాయని పేర్కొంది. ఈ ఉష్ణమండల అరణ్యాలు కేవలం జంతు నివాస ప్రదేశాలు కాకుండా, ప్రకృతి నిర్మించిన మౌలిక వసతులుగా వ్యవహరిస్తున్నాయి. వాటి నష్టం అనేక ప్రాథమిక జీవన వ్యవస్థలకు దెబ్బతీస్తుంది.

**- అరణ్యాల జీవావరణానికి అందిస్తున్న ముఖ్య సేవలు**

వాతావరణ నియంత్రణలో ఈ అరణ్యాలు ప్రపంచం ఉద్గారించే మొత్తం ఫాసిల్(శిలాజ) ఇంధన కార్బన్‌లో దాదాపు సగాన్ని, అంటే సుమారు 13.1ా 1.4 గిగాటన్నుల కార్బన్ డైయాక్సైడ్ ను ప్రతి సంవత్సరం శోషిస్తాయి. నీరు, నేల రక్షణలలో ఈ వ్యవస్థలు ప్రతి సంవత్సరం 2.3 మిలియన్ టన్నుల నైట్రోజన్, 527 మిలియన్ టన్నుల సోయిలు, సడిమెంట్‌ను నిల్వ చేసి నదులు, ఆనకట్టలు, విద్యుత్




ప్రాజెక్టులను రక్షిస్తాయి. భూక్షయాన్ని వర్షపు నీటి ప్రవాహల నుండి రక్షించి భూమిలోనికి నీటిని తమ వేర్లద్వారా పంపించి

మిగతా 3వ పేజీలో..



## బిసి రాష్ట్ర బంధు విజయవంతం

**వేద న్యూస్, మెట్ పల్లి:**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో బిసి జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల హనుమాండ్లు,కోరుట్ల నియోజకవర్గం మహిళా విభాగం నాయకురాలు జోరిగే రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ మీదుగా డిపో వరకు బైక్ ర్యాలీ నిర్వహించి తెరిచిన వ్యాపార సముదాయాలను మూసి వేయించారు.పాత బస్టాండ్ చౌరస్తాలో బిసి ద్రోహుల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర బిసి ప్రజలలో రాజ్యాధికార కోసం పోరాడే చైతన్యం వచ్చింది.తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలతో బిసి బంద్ కార్యక్రమంలో భాగంగా వ్యాపార సంస్థలను,విద్యాసంస్థలను మూసివేస్తూ విజయవంతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.ఖబర్దార్ బీసీ ద్రోహులంటూ నినాదాలతో పాత బస్టాండ్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు.ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న బిసి ప్రజల త్యాగాలు మరువలేనివని అన్నారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చేదాకా బీసీలకు అది చేస్తాం,ఇది చేస్తామని కల్లబొల్లి మాటలతో, అమలు గాని హామీలతో మభ్యపెట్టి తీరా అధికారంలోకి వచ్చినక బీసీ ప్రజలపై ఉక్కు పాదం మోపి అణగదొొప్పే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ప్రజలు తిరగబడి బీసీ రాజ్యాధికారం సాధించి తీన్మార్ మల్లన్నను ముఖ్యమంత్రి చేసేదాకా బిసి ప్రజల శక్తి, మహిళా శక్తి

మిగతా 2వ పేజీలో..

## గంజాయి రహిత సమాజం మనందరిదీ బాధ్యత

**వేద న్యూస్, వీర్నపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి సీతారం నాయక్ తండాలో శ్రీ ధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ ఆధ్వర్య ంలో మతుపదార్థాల వలన కలుగు అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.గంజాయి రహిత సమాజం మనందరిదీ బాధ్యత" అని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించడంలో ప్రతి పౌరుడూ బాధ్యతగలవారిగా వ్యవహరించి,ఈమత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు, యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించడం వల్ల సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు

మిగతా 4వ పేజీలో..

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**వేద న్యూస్, వరంగల్ :**



జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, మరియు ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి-శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య

మిగతా 4వ పేజీలో..

## ఆర్థికంపై 'బీసీ బంద్' ఎఫెక్ట్

**- బీసీ సమాజం అలర్ట్ - ఏకతాటిపైకి అన్ని వర్గాల ప్రజలు**

**వేద న్యూస్, డెస్క్:**




తెలంగాణలో బీసీ సమాజం 42 శాతం రిజర్వేషన్ల హక్కుల అంగీకారాన్ని కోరుతూ బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావం చూపింది. విద్య, ఉద్యోగ, రాజకీయ హక్కుల కోసం జరిగిన ఈ బంద్ సామాజిక, ఆర్థిక రంగాలపై సార్వత్రికంగా ప్రభావం చూపినట్టు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీసీ సంఘాలు తమ న్యాయమైన హక్కుల కోసం దీర్ఘకాలంగా పోరాడుతున్న నేపథ్యంలో ఈ బంద్ నిర్వహణకు పెద్ద ఎత్తున మద్దతు లభించింది. రాష్ట్రంలో బీసీలకు అందని వాస్తవ రిజర్వేషన్ల శాతం, ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి పెరిగినది. ఈ ఉద్యమం ద్వారా బీసీ సమాజం తమ సమస్యలను సార్వత్రికంగా ప్రభుత్వం, సమాజానికి గుర్తు చేయగలిగింది. నిరుద్యోగ యువత, విద్యార్థులు ఈ ఉద్యమంలో ముఖ్యంగా ముందుండగా, వారు ఎదుర్కొంటున్న కష్టాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

**- ఆర్టీసీకి సుమారు రూ.కోటి నష్టం**

ఈ బంద్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆర్టీసీ సంస్థకు సుమారు రూ.కోటి ఆర్థిక నష్టం చోటు చేసుకున్నది. బంద్ కారణంగా బస్ స్టేషన్ ల లో బస్సులు నిలిపివేయబడి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వ్యాపార రంగం కూడా ఆపాదితమై, చిల్లర వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ రంగాలు సైతం ఈ చర్యల వల్ల ఆర్థిక దెబ్బతిన్నాయి. బంద్ ద్వారా బీసీ సమాజం తమ అభ్యర్థనలకు గట్టి ధర్మసంకల్పం చూపినందున, ప్రభుత్వం దీనిని దృష్టిలోకి తీసుకుని సమగ్రమైన పరిష్కారాలు అందించాలి.

**- రాజకీయ పరిణామాలు**


బీసీ బంద్ జరిగిన ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి సహా ఇతర రాజకీయ నాయకులు బీసీ సమాజం ఆందోళనలకు సహానుభూతితో

మిగతా 4వ పేజీలో..

## ప్రజాసేవలో కచ్చితమైన విధానం అవసరం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు పెద్ద సంబరంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రూప్-2 పరీక్షలో విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఆత్మబలిదానాలు, అహంకారం పెరిగిపోవడంతో రాష్ట్రం ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందడుగు వేసిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించగా, తాము ప్రభుత్వం స్వీకరించి విధేయతతో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు పట్టించుకోకుండా ప్రభుత్వం ఆచరించిన నిర్లక్ష్యం పై సీఎం రేవంత్ గట్టి విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దుకొన్నప్పటి నుంచి పదేళ్లుగా అధికారంలో ఉన్న పాలకులు నిరుద్యోగ సమస్యలను దృష్టిలో పెట్టుకోవడం లేదు అని సీఎం గట్టి విమర్శలు చేశారు. అమరుల త్యాగాల పునాదులపై రాష్ట్రం ఏర్పడినప్పటికీ, గత ప్రభుత్వాలు ఉద్యోగ భర్తీ విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.




ముఖ్యంగా, గత పదిహేనేళ్లలో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ జాప్యం కలిగి ఉండటం రాష్ట్ర యువతలో తీవ్ర నిరాశకర పరిస్థితిని సృష్టించిందని అన్నారు. ప్రస్తుత

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ కృషి అవసరం

**–'బీసీ' రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి.. –సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత**



**వేద న్యూస్, వికారాబాద్:**

'బీసీ' రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ కృషి అవసరమని, ఇరు ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలని సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో బందులో శనివారం ఆమె పాల్గొని మాట్లాడారు. బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నదని వివరించారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారని, రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదని వివరించారు. రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ.. అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదని చెప్పారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కు రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను పాలకవర్గ పార్టీలు నిరూపించుకోవాలని కోరారు.

# విద్యార్థులకు పలు వస్తువులు పంపిణీ

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల( రైలు బడి) పాఠశాలలో హెల్పింగ్ హైండ్స్ స్వచ్ఛంద సంస్థ (హైదరాబాద్) వారు సుమారు 80 వేల రూపాయల విలువగల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ షూ, నోట్ బుక్స్, పెన్సిల్స్ వైట్ టీ షర్ట్ పాయింట్స్, దీపావళి సందర్భంగా క్రాకర్స్ స్వీట్ బాక్స్,తల్లిదండ్రులకు గ్రోసరీ ఐటమ్స్ చక్కెర పప్పులు డ్రై ఫ్రూట్స్ గోధుమపిండి మొదలగునవి పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నిర్మలజిల్లా సొసైటీ అధికారి రామకృష్ణ ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల సిహెచ్ బాలనాగచారి, అతిథులుగా విచ్చేసి వారి చేతుల




మీదుగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ వాలంటీర్ బద్దం అనూష,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్కూల్ కు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ విద్యార్థులకు తాగునీటి సమస్య తెలుసుకొని 100 లీటర్ల వాటర్ ప్యూరిఫైయర్ ను తడగొప్పుల మురళి, విజయ, లు స్కూల్ కి అందజేశారు. విద్యార్థులకి తాగునీటి సమస్య దృష్టిలో పెట్టుకొని ప్యూరిఫైయర్ వితరణ చేసినందుకు విద్యార్థులు, గ్రామస్థులు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్,జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉష,మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్, గ్రామ ప్రముఖులు, మొదలగు వారు రజిత, లావణ్య, లు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా డివిజన్ కేంద్రంగా ఉన్న వేములవాడలో సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్సు డిపో వద్ద బిసి సంఘాలు బందుకు పిలుపు ఇచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ పక్షాన బందుకు పూర్తి సంపూర్ణమద్దతు తెలియజేసి తెల్లవారుజామునే 5 గంటలకు, బస్సు డిపో వద్ద ధర్నా చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట రూపకంగా అమలు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని,డిమాండ్ చేశారు. బందు పిలుపుకు సహకరించిన అన్ని వర్గాల వ్యాపారస్తులకు, సాధారణ ప్రజలకు, సిపిఎం పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి, ముక్తి కాంతా అశోక్, గురిజల శ్రీధర్, రామంచ అశోక్, చిలుక బాబు, కడారి శివ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన బిసి బంద్



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల అనంతపల్లి గ్రామంలో ఈ రోజు బిసి బందుకు మద్దతుగా స్కూలు షాపులు ప్రశాంతంగా బందు చేసుకొని బీసీలందరూ బంధు చేశారు. కార్యక్రమంలో అల్వాల ధర్మయ్య, జాగిరి వెంకటేష్, గంగాధర లక్ష్మణ్, నేరెళ్ల మునీందర్,గంగినేని కరుణాకర్, అల్వాల వెంకటేష్, కొమురయ్య, అనిల్, శేఖర్, సాగర్, బంధులో పాల్గొని విజయవంతం చేసారు.

# బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జెఎసి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ సంపూర్ణంగా తెలంగాణ బంద్ (బీసీ బంద్)" లో పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిండు అసెంబ్లీలో చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసింది. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయి. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్ లో చేర్చారు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమీషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదు.. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక. 52 శాంతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుంది. అ కుటుంబమే రాజ్యం ఏలుతుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటినుండి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేక పోయారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులుండాలి.. కానీ ముగ్గురున్నారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవి. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టులో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు. మోదీ, క్యాబినెట్ లో 27 మంది ఓబీసీ, మంత్రులు ఉన్నారు.

**– బిజెపి నిజాయితీని ఎవరు శంకించలేరు.**

మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ,తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలి. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారి. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు వచ్చే వరకు ఆగదు.



మరొక్కసారి తెలంగాణ బంద్ (బీసీ బంద్)" కు సహకరించిన బీసీ సంఘాల నాయకులకు, బోయినిపల్లి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, నాయకులు రాజూరి కిరణ్, సారంపల్లి రాజు ,స్వామి కుమార్, కల్యాణ అనిల్ కుమార్, మధు, ప్రదీప్, సాయికుమార్ ,బ్రహ్మ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వేద న్యూస్, చొప్పదండి :**

మండలంలోని రాగంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రాగంపేట లో 5 వ తరగతిలో చదువుతున్న దీకొండ స్వాద్విన్ తండ్రి అశోక్ అనారోగ్య కారణాలతో ఇటీవలే మరణించాడు. అతని తల్లి, నానమ్మ, తాతయ్య ఇది వరకే చనిపోయినందున స్వాద్విన్ అనాథగా మారినందున జెడ్ పి హెచ్ ఎస్ రాగంపేట ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 12500 రూపాయలను విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు దినకర్, ఉపాధ్యాయులు కర్ర వెంకటరాం రెడ్డి, గంగేశం, శ్రీనివాస్, నర్సయ్య, రజియోద్దీన్, రాజకుమార్, యుగేందర్, శంకరయ్య, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాష్ట్ర బంధు విజయవంతం

ఎంటో నిరూపిస్తామని అన్నారు. దొరల,రెడ్డిల గడిల ముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన నాయకులు అమర్,పాషా,బీమన్నా,రైతు నాయకులు ఆకుల అంజయ్య, గోనెలా రాజారెడ్డి,చిన్నోళ్ల అంజయ్య,కార్యకర్తలు ఆకుల అజయ్,ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బందు విజయవంతం చేసిన ప్రజలకులి ధన్యవాదాలు

**వేద న్యూస్, మెట్ పల్లి:**

బిసి జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మెట్పల్లిలో విద్య సంస్థలు వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బందు చేసినందుకు మరియు ఈ బందుకు సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు బీసీ సంఘాల నాయకులకు మరియు ఈ బందు కు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలు మద్దతు ఇచ్చినందుకు బిసి జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప , మా వాటా మాకెంతో అనే నినాదంతో మెట్పల్లి పట్టణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి బందును విజయవంతం చేయడం



జరిగింది. తెలంగాణలో బీసీలు దాదాపు 55 శాతం ఉంటే వారికి కేవలం స్థానిక సంస్థలలో 27శాతం రిజర్వేషన్లు కల్పించడం బాధాకరమని మా వాటా మాకెంతో అనే నినాదంతో ఉద్యమాలు చేస్తామని తెలిపారు గౌరవ ప్రధానమంత్రి గారు వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంటులో చట్టం వెంటనే తీసుకురావాలని మరియు చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. తెలంగాణ ఏర్పాటు కొరకు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏ విధంగానైతే సకల జనుల సమ్మెలో పాల్గొన్నారో భవిష్యత్తులో బీసీ రిజర్వేషన్ల కొరకు శాంతియుతంగా ఉద్యమాలు చేసే దానికి అన్ని వర్గాల ప్రజలు మరియు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపాలని కోరారు. ఈ బందు కార్యక్రమంలో బిసి చేసిన నాయకులు కన్వీనర్ తోటి అంజయ్య, నాయకులు బొమ్మనశంకర్, నల్ల వెంకటేశ్వర్లు, దోమకొండ రమేష్, రమేష్, దేవేందర్ లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు జువ్వడి నర్సింగరావు, కొమిరెడ్డి విజయ్, చంద్రశేఖర రావు, బొడ్ల రమేష్, ఆకుల ప్రవీణ్, సుఖేందర్, గౌడ్ ఆకుల హనుమాన్లు వడ్డేపల్లి శ్రీనివాస్, బత్తుల లక్ష్మణ్,ఉస్మాన్ జెట్టి లింగం ఆకుల లింగారెడ్డి, షాకీర్ బొడ్ల ఆనంద్, యామరాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే కు నిరసనగా శనివారం తెలంగాణ బీసీ బంద్ కు పిసిసి ఆదేశాల మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు స్వచ్ఛంధంగా బంద్ లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ల పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రసమయి ఇంటిపై..కాంగ్రెస్

# బందిపోట్ల దాడి సరికాదు

## - జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



మేము దాడులు చేయాలనుకుంటే కాంగ్రెస్ నాయకులు ఊర్లు వదిలి పరుగెత్తాల్సి వస్తుంది ప్రజాపాలనలో గుండాగిరి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ గుండాలను పెంచిపోషిస్తున్న ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ రసమయి బాలకిషన్ కు నియోజకవర్గములో వస్తున్న ప్రజాదరణ ఓర్వలేకనే దాడులు, బెదిరింపులు మానకొం డూర్ మాజీ ఎమ్మెల్యే.పేద, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి పదేళ్లు ఎమ్మెల్యే గా ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలో ప్రజల నాయకుడిగా ఉంటున్న మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ఇంటి పై కాంగ్రెస్ బందిపోట్లు దాడులు చేసి పైశాచికానందం పొందుతున్నారని, కాంగ్రెస్ నాయకులకు దమ్ము,ధైర్యం ఉంటే మీ ఎమ్మెల్యే ని ఫస్ట్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడమని చెప్పండని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు అన్నారు.ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ చేతకాని దద్దమ్మల లెక్క కాంగ్రెస్ గుండాలు రసమయి బాలకిషన్ ఇంటిపై దాడులు చేయడం మానుకోవాలని,మా బీఆర్ఎస్ సైన్యంతో కలిసి దాడులు చేయాలనుకుంటే కాంగ్రెస్ నాయకులు ఊర్లు వదిలి పరుగెత్తాల్సి వస్తుందని అన్నారు.మానకొండూర్ నియోజకవర్గములో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని గ్రహించి స్థానిక ఎమ్మెల్యే సారథ్యంలోనే కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఇంటిపై,బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు దాడులకు తెగబడటం కాదు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కాంగ్రెస్ నాయకులకు ప్రజల్లోకి వెళ్లే ముఖం లేకనే నిత్యం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై ఎదో ఒకటి కథ అల్లుతూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ నాయకులు ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన ప్రజల్లో రసమయి బాలకిషన్ కి ఉన్న ఇమేజ్ ని డ్యామేజ్ చేయలేరని...తెలంగాణ ఉద్యమంలో సీమాంధ్ర నాయకులకు తన పాటతో దడపుట్టించిన నాయకుడని...నిత్యం ప్రజల్లో మెదిలే నాయకుడు రసమయి బాలకిషన్.మాత్రమేనన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. ఇప్పటికైనా మీ ప్రజాపాలనలో గుండాగిరి రాజ్యం చేయకండి...మీరు ఇలాగే చేస్తే ప్రజలు మిమ్మల్ని, మీ నాయకుల్ని ఊర్లలోకి రానివ్వరని హెచ్చరించారు.

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని సత్కరించిన సత్యప్రసన్న రెడ్డి

**వేద న్యూస్, చొప్పదండి :**




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ ఫలితాలకు నాంది పలుకుతున్న ఖ్యాతి చెందిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్, గోపాలరావుపేట శ్రీమతి కర్ర సత్య ప్రసన్నా వెంకటరామ్ రెడ్డి, రెహమాన్, మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ సిరిపురం నాగ ప్రసాద్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మరియు తదితరులు ఆత్మీయంగా సత్కరించారు.

# స్వాద్విన్ కు ఎమ్మెల్యే సత్యం సహాయం

**వేద న్యూస్, చొప్పదండి :**



మండలంలోని రాగంపేట గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయి అనాథగా మారిన బాలుడు స్వాద్విన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం వెంటనే అందేలా చూడాలని ఆదేశించడంతో పాటు భవిష్యత్తులో అన్ని విధాలా బాలుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కుక్కల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాష్ట్ర బందు విజయవంతం

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బిసి జేఏసి పిలుపు మేరకు రాష్ట్ర బందు కార్యక్రమంలో భాగంగా మాజీ యం పీటీసి పొనకంటి చిన్న వేంకట్ ఆధ్వర్యంలో, నాయకులు కార్యకర్తలతో కలసి గ్రామంలో తెరిచిన వ్యాపార సముదయాలను మూసి వేయించారు. ఈ సందర్భంగా వెంకట్ మాటాడుతూ స్థానిక సంస్థల్లో బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కలిపించాలని, అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, (యువకులకు )రాజ్యాధికారం కోసం పోరాడే చైతన్యం వచ్చింది, ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న బిసి ప్రజల త్యాగాలు మరువలేనివని అన్నారు. బందుకు మద్దతు ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో దోస భూమేశ్వర్, తుమ్మల సామెల్, శివ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# అడవులకు పొంచిన ప్రమాదం



జలపలకాన్ని పెంచి వృథాగా పోయే నీటిని.. భూగర్భ నీటిని పెంచుటలో సహకరిస్తాయి. వర్షపాతం పునరుద్ధరణలో అరణ్యాలు ప్రాంతీయ వర్షపాతంలో 10-14 శాతం వంతును పునరావృతం చేస్తాయి, వ్యవసాయం, నదీ వ్యవస్థలను నిలిపి ఉంచుతాయి. ప్రపంచ ఆర్థిక రక్షణ లో వరదలు, భూకంపాలను మరియు తుఫాన్ల వల్ల కలిగే నష్టాలను తగ్గించి, సుమారు 81 బిలియన్ అమెరికన్ డాలర్ల వరకు స్థూల జీడీపీ నష్టాన్ని నిరోధిస్తాయి.

**- ఖండాల వారీగా ప్రమాద కేంద్రాలు**

యూ.ఎన్.ఇ.పి. విశ్లేషణ ప్రకారంగా ఆఫ్రికా ఖండంలో అరణ్య సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజల సంఖ్య అత్యధికం. ఆసియా-పసిఫిక్ ప్రాంతాలు, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా, అధిక ముప్పులో ఉన్న అరణ్య సమీప జనాభా అత్యధికంగా కలిగి ఉన్న ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి.

**- అమెజాన్ అరణ్య మలుపు స్థానం**

రిపోర్ట్ ప్రకారం..అమెజాన్ లోయలో 20-40 శాతం అరణ్య నష్టం సంభవిస్తే అది ఒక పరివర్తన బిందువు వద్దకు చేరుతుందని హెచ్చరించింది. ఆ స్థితిలో అరణ్య-వర్షపాతం పరస్పర సంబంధం బలహీనపడి, ఉష్ణ అరణ్యాలను పొడి సవన్నా ప్రదేశాలుగా మార్చే ప్రమాదం ఉంది.

**- ఆర్థిక లోటు, విధానపరమైన చర్యల అవసరం**

యూ.ఎన్.ఇ.పి. స్టేట్ ఆఫ్ ఫైనాన్స్ ఫర్ ఫారెస్ట్-2025 నివేదిక ప్రకారం, ప్రతి సంవత్సరానికి 216 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి లోటు భర్తీ చేయాల్సి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అందించే 400 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యవసాయ సబ్సిడీలలో పావు వంతు ఈ దిశగా మార్చడమే ఈ లోటును సగానికి తగ్గించగలదని పేర్కొనబడింది.

**- యూ.ఎన్.ఇ.పి. సూచనలు**

ఆర్.ఇ.డి.డి పథకానికి ఆర్థిక మద్దతు పెంపు. స్థానిక, ఆదివాసీ సమాజాల ఆధ్వర్యం లో అరణ్య పరిరక్షణ బలోపేతం. అరణ్య రక్షణను జాతీయ వాతావరణ మార్పు అనుకూల విధానాల్లో అనుసంధానం చేయడం. "అరణ్యాలు కేవలం కార్బన్ నిల్వలు కాదు-అవి మన ఆహారం, నీరు, మరియు ఆర్థిక వ్యవస్థల ప్రాణాధారాలు." అని యూ.ఎన్.ఇ.పి. కార్యనిర్వాహక అధికారి ఇంగర్ ఆండర్సన్ పేర్కొన్నారు. యూ.ఎన్.ఇ.పి. ఈ నివేదిక ప్రపంచ దేశాలకు అరణ్య పరిరక్షణను అగ్రగామి ఆర్థిక వ్యూహంగా మలచాలని విజ్ఞప్తి చేస్తోంది. ఒక్క హెక్టారు అరణ్యాన్ని కాపాడటం జాతీయ ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రయోజనాల పరంగా సూక్ష్మ పెట్టుబడికి మించి ఫలితాలను అందిస్తుంది.



**రవిబాబు పిట్టల**
**పర్యావరణవేత్త,**
**సంయుక్త కార్యదర్శి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ,**
**మాజీ సహాయ ఆచార్యులు, జెఎన్టియుహెచ్.**

# రాష్ట్ర బందులో పాల్గొన్న బిజెపి నాయకులు

**వేద న్యూస్, శాయంపేట:**


శాయంపేట మండలంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీ జేఏసీ ఇచ్చినటువంటి తెలంగాణ బందుకు మద్దతు తెలుపుతూ బందులో పాల్గొన్న బిజెపి మండల నాయకులు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్లు లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు.అధికారంలో వచ్చిన నాటి నుంచి బీసీలను మభ్యపెడుతూ బీసీలను మోసం చేసే కుట్ర పన్నుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అవలంబిస్తున్నటువంటి బీసీ వ్యతిరేక విధానాలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా మోసపూరిత హామీల తోటి బీసీలను 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతుంది తప్పితే కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి అనేది లేదు ఏ రోజుకైనా బీసీలకి న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ మాత్రమే అని వారు సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, జిల్లా ఓబిసి మోర్చ నాయకులు ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కురాకుల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



# సేవావాది డాక్టర్ తిరుపతి

- పేదల కోసం పరితపించే మనసున్న వైద్యుడు
- సామాజిక సేవలోనూ కనవేన ముందంజ..
- 'సురక్ష' ఆస్పత్రి ద్వారా తక్కువ ఖర్చులో విలువైన వైద్యం
- ఐఎంఏ హుజూరాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడిగా ఎన్నిక

**వేద న్యూస్, జమ్మికుంట:**



నలుగురికి సేవ చేయాలనే ఆశయం.. దానికోసం ఎంత కష్టమైనా పడే ఓర్పు.. ఆనందం డబ్బుల్లో కాదు.. పేదలకు సేవ చేయడంలో, ఎదుటివారి చిరునవ్వులో ఉంటుందని నమ్మే వ్యక్తి.. ఆయనే సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ కనవేన తిరుపతి. పేదలకు తక్కువ ఖర్చులో ఉన్నతమైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో డాక్టర్ పట్టా పొందారు. కష్టపడి చదివించిన తల్లి పేరు నిలబెట్టారు. పుట్టిన గడ్డపై మమకారంతో తన ఊరికి తోచినంతలో ఆర్థికంగా, హార్దికంగా సాయం చేస్తూనే.. వైద్యుడిగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ.. ఉన్న ఊరునూ, కన్న తల్లి పేరును నిలబెడుతున్నారు. జమ్మికుంట పట్టణంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించి చక్కటి వైద్యం తన ప్రాంత ప్రజల మధ్యే కొనసాగిస్తున్నారు. పేద ప్రజల కోసం ప్రత్యేకంగా ఫ్రీ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ..ఇటు వైద్యం.. అటు సామాజిక సేవ చేస్తూ.. ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఎవరికి వారే బరువైన ప్రస్తుత తరుణంలో పరుల హితం కోసం పరితపిస్తూ మంచి మనసున్న వైద్యుడిగా పేరు గాంచారు. ఐఎంఏ హుజూరాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికయిన సందర్భంగా ప్రత్యేక కథనం..

**- ప్రజలకు సు'రక్ష' వైద్యం**

జమ్మికుంట పట్టణంలోని సురక్ష మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్ కనవేన తిరుపతి ఎంబీబీఎస్ డీఎన్‌బీ జీఎం, ఆయన జీవిత భాగస్వామి డాక్టర్ కె.స్వర్ణలత స్త్రీల వైద్య నిపుణురాలు ప్రజలకు చక్కటి సు'రక్ష' వైద్యం అందిస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అని భావించకుండా తలపు తట్టిన పేషెంట్స్‌కు వైద్యం అందిస్తున్నారు. వైద్యం వృత్తిగా సేవ ప్రవృత్తిగా డాక్టర్ తిరుపతి స్వర్ణలత దంపతులు చక్కటి ట్రీట్‌మెంట్ పేషెంట్స్‌కు అందిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అన్ని రకాల ఇన్సూరెన్స్ సౌకర్యాలు సురక్ష ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి. వృత్తిలో అంకితభావం, నైపుణ్యం కలిగి ఉండటంతో పాటు నిత్య విద్యార్థిగా అంశాలపై నేర్చుకునే తత్వం కలిగిన వైద్యులుగా సురక్ష హాస్పిటల్ వైద్యులు ఉన్నారని ట్రీట్‌మెంట్ పొందిన పేషెంట్స్ వెల్లడించారు. జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, ఎంబీబీఎస్(కేఎంసీ), డీఎన్ జనరల్ మెడిసిన్ వైద్యుడైన కె.తిరుపతి.. ఆయన జీవిత భాగస్వామి కె.స్వర్ణలత ఎంబీబీఎస్(కేఎంసీ), ఎంఎస్ అబ్‌స్ట్రెటిషియన్, ఎఫ్ఎంఏస్, డీఆర్ఎం(జర్మనీ), ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ల్యాపరోస్కోపిక్ సర్జన్.. 24/7 సురక్ష ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారు.

**- సేవాసారథి తిరుపతి**

జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన సమ్మయ్య కొమరమ్మ దంపతుల కుమారుడు తిరుపతి. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన తిరుపతిని తన మాతృమూర్తి కొమరమ్మ కష్టపడి చదివించారు. తల్లి కష్టం, శ్రమను గమనించిన తిరుపతి చిన్ననాటి నుంచి చదువులో రాణించి..వైద్య విద్యలోనూ ప్రతిభ చాటి డాక్టర్‌గా రాణిస్తున్నారు. వైద్యుడిగా జమ్మికుంట పట్టణంలో స్థిరపడినప్పటికీ తన సొంతూరిపైన ప్రేమను చూపుతూ..తన వంతు సహాయ సహకారాలను అందించడంలో తిరుపతి ముందుంటారు. తన ఊరిని ఏ'నాడు' మరువకుండా గ్రామంలో ఏ అభివృద్ధి పనికి అయినా తన వంతు సాయం చేస్తుంటారు. గ్రామప్రజల ఆత్మీయుడిగా పేరు గాంచిన డాక్టర్ తిరుపతి గ్రామంలో ప్రజల ఆరోగ్యం శ్రేయస్సు కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ..ఉచిత వైద్యంతో పాటు మందులను అందించారు. తమ గ్రామ వాస్తవ్యుడయిన డాక్టర్ తిరుపతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) హుజూరాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల మాచనపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ తిరుపతి భవిష్యత్‌లో ఇంతింతై వటుడింతై అన్నట్టుగా.. ఐఎంఏలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, ఆయన సేవలు జిల్లా వ్యాప్తంగా అవసరమని ఆకాంక్షించారు. ఆయన పేద ప్రజల కోసం పరితపించే వైద్యుడని, ప్రజా వైద్యుడిగా ఆయన మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా అభిలషించారు. డబ్బుతో నిమిత్తం లేకుండా పేదలకు సరైన వైద్యం అందించాలనే మనస్తత్వం కలిగిన వైద్యుడు తిరుపతి అని వెల్లడించారు.





# స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందును విజయవంతం చేయడానికి బీసీలకు మద్దతుగా స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేయించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో బంద్ ప్రశాంతంగా జరిపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల బంద్ పిలుపునకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి.కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకం అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, నాయకులు గడిపే విజయ్,కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి సుమన్, ప్రశాంత్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవిభాగంపై అవగాహన




**వేద న్యూస్, శాయంపేట:**

హన్మకొండ జిల్లా శాయంపేట మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పరకాల జూనియర్ సివిల్ న్యాయమూర్తి సాయి శరత్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాయంపేట రంజిత్ రావు ,సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్ ,పరకాల మండల న్యాయ కమిటీ వారు విద్యార్థులకు న్యాయవిభాగం పై అవగాహన కల్పించారు .దీనిలో భాగంగా బాలల హక్కులు, సంరక్షణ ,బాలల చట్టాలు, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు మొదలైన అంశాల మీద అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం మాధవి మేడం అధ్యక్షత వహించగా ఒంటేరు రాజమౌళి లీగల్ సెల్ నెంబర్ పరకాల , మేకల శ్రవన్ అడ్వకేట్ పరకాల మండల సెక్రెటరీ , లక్కా శంకర్ అడ్వకేట్ పరకాల, పాఠశాల బోధన సిబ్బంది విద్యార్థినీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేయూలో బీసీ బందు సంపూర్ణం




## -ఎస్డీఎల్సీ చౌరస్తాలో ధర్నా

**వేద న్యూస్, హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు మద్దతుగా కాకతీయ యూనివర్సిటీ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం మరియు డిఎస్ఏ, బిఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ ఆలిండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్, పి.డి.ఎస్.యు ఇతర విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రతి విభాగంలో తరగతులను బహిష్కరించారు. తదనంతరం ఎస్డీఎల్సీ చౌరస్తాలో వివిధ బీసీ సంఘాలతో కలసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణలో బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవోను గవర్నర్ నిలుపుదల చేయడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుందని, తక్షణమే రాజ్యంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్, బీఆర్ఎస్వీ వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ లంక రాజగోపాల్, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్, కాకతీయ యూనివర్సిటీ బిఎస్ఎఫ్ నాయకులు శివ నాస్తిక్, పి.డి.ఎస్.యు నాయకులు నర్సింహారావు, బీసీ నాయకులు సుధగాని మధు, చెల్పూరి శ్రీకాంత్, అన్వేష్, దొగ్గెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణ

# పనులను పూర్తి చేయాలి



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా మరియు వర్షకొండ గ్రామంలో అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూ స్థలంలో నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. శనివారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వర్షకొండ గ్రామంలో (ఈజీఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా, వర్షకొండ గ్రామంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఇండ్ల పనులు ప్రారంభం చేయనటువంటి లబ్ధిదారులకు రెండు, మూడు నోటీసులు అందించి అర్హులైన వారికి కేటాయించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్య ప్రసాద్. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ ,హౌసింగ్ పిడి ప్రసాద్, ఎంపీడీవో మహమ్మద్ సలీం, తహసిల్దార్ వర ప్రసాద్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి

**వేద న్యూస్, వరంగల్:**

నగరం లో బాణాసంచా విక్రయదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బాణాసంచా దుకాణ దారులు పాటించాల్సిన విధి విధానాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల పై శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దీపావళి పండుగను నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానంగా బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పండగ సందర్భంగా బాణసంచా దుకాణదారులకు అనుమతులు మంజూరు క్రమం లో సూచించిన జాగ్రత్తలు తూ చా తప్పకుండా పాటిస్తూ విక్రయాలు జరిపేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు.బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద అగ్నిమాపక భద్రతా చర్యలు తప్పనిసరి అని,నగర వ్యాప్తంగా వరంగల్ లో 3 ప్రాంతాల్లో హన్మకొండ పరిధిలో.6 దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్కడ మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని పండుగ వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల భద్రతే మా మొదటి కర్తవ్యం అని అందుకే టపాకాయల దుకాణాలను కేవలం అనుమతించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, సురక్షిత ప్రాంతాలు,ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రజల భాగస్వామ్యంతో, నగర ప్రజలు సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకునేలా జీ డబ్ల్యూ ఎంసీ అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటుందని పరిశుభ్రత, భద్రత, ప్రజల అవగాహన దీపావళి విజయవంతం కావడానికి మూడు ప్రధాన అంశాలు అని మేయర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేసిన మెపా



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

42 శాతం రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ బంద్ లో భాగంగా హనుమకొండలో జరిగిన ర్యాలీ లో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అధిక జనాభా లో ముదిరాజ్ ల వాటా నే అధికం అని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ముదిరాజ్ లకే మేలు జరుగుతుందని,ఈ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి బీసీ బిడ్డకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న కాలంలో జరిగే ప్రతి బీసీ ఉద్యమానికి మెపా సహకారం ఎల్లవేళల ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్,హనుమకొండ యూత్ విభాగం అధ్యక్షుడు గోనెల సాగర్ ముదిరాజ్, యూత్ ప్రధాన కార్యదర్శి గోనెల దేవేందర్ ముదిరాజ్, ఎనిమిదవ డివిజన్ ఉపాధ్యక్షుడు మునిగల సదానందం ముదిరాజ్, గందపల్లి రాజేష్ ముదిరాజ్ ,గోనెల శ్రావణ్ ముదిరాజ్ ,గందపల్లి రవి ముదిరాజ్, కంకణాల శ్రీకాంత్ ముదిరాజ్, మెపా కార్యవర్గ సభ్యుడు ఆళ్ల నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**వేద న్యూస్, హన్మకొండ:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి 58 వ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి కాలనీ,శ్రీనగర్ కాలనీ,శ్రీ లక్ష్మి నగర్ కాలనీ మరియు రాఘవేంద్ర నగర్ ఫేస్ లో లలో రూ. 1.65 కోట్లతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. నియోజవర్గ పరిధిలో అత్యవసర ప్రాంతాల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఓకే రోజు డివిజన్ లో సుమారు రూ. 1.65 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్ లో పనులను అడిగిన వెంటనే పరిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే ని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించిన తమ కృతజ్ఞత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు అధికారులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజం మనందరిదీ బాధ్యత

గమనిస్తూ ఉండాలని, అవసరమైతే సమయానుకూలంగా మార్గ నిర్దేశనం చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు. అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గర్జనపల్లి గ్రామానికి చెందిన సీఐడీ ఎస్పీ రాంరెడ్డి భూక్య. శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ స్థాపించి సామాజిక సేవకార్యక్రమలు చేయడం అభినందనియమని ఎస్పీ. తెలిపారు. ఎస్పీ.వెంట సీఐడీ ఎస్పీ రాంరెడ్డి, శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ సభ్యులు, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపినారు ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని కోరిరు. దీనికనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకోవాలని కోరారు. ఆసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆన్లైన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. టీబి భారత్ ముక్తి మూర్ఛ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్యూనైజేషన్ ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధిగ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని సూచించారు. జిల్లాలో నమోదైన కుష్టి వ్యాధి కేసులకు తగిన చికిత్సలు అందించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల దగ్గరి ఇంటి వారిని స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు చేసి వ్యాధులు విస్తరించకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించేముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను తప్పక పాటిస్తామని సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంపై ‘బీసీ బంద్’ ఎఫెక్ట్

స్పందిస్తున్నారు. కానీ బంద్ ప్రభావం రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తతకు గురిచేసింది. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై వేర్వేరు పార్టీల మధ్య విభేదాలు పెరిగి, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. బీసీ సమస్యకు తక్షణమే తగిన పరిష్కారం అందకపోతే రాష్ట్రంలో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని అనిపిస్తోంది. సమాజంలోని ప్రధాన వర్గాల సంక్షోభానికి ప్రతిగా, తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను క్రమంగా, సమగ్రంగా పరిశీలించి, న్యాయమైన రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాసేవలో కచ్చితమైన విధానం అవసరం

ప్రభుత్వం బాధ్యత తీసుకుని నిరుద్యోగులను ప్రభుత్వ రంగంలోకి పంపిణీ చేయడం ప్రారంభించడంతో కొత్త ఆశలు వెలుగుతున్నాయని చెప్పారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసేవకులుగా భావించి, సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని, అందరి కలలతో కలిసి రైజింగ్ తెలంగాణ 2047 విజన్‌ను సాధించాలని హృదయపూర్వక ఆహ్వానం ఇచ్చారు. గత ప్రభుత్వాల అక్రమ చర్యలు, సోషల్ మీడియా ద్వారా వ్యాపించే నష్టకర ప్రచారాల మధ్య కూడా ప్రజాసేవ మార్గంలో నిలబడాలని, స్త్రీ, యువత, పేదలకు సహకరించి సమాజం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థుల హక్కులు కాపాడడంలో జాగ్రత్తగా ఉండాలని, హాస్టల్స్ లో భద్రత పాటించాలని సూచిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులకు ఉందని స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073